# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

గురువారం | 28 మార్చి, 2024 | పేజీలు : 04




వివరాలు మెయిన్‌లో...

## వడదెబ్బ నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి

## మాతృ మరణాల నివారణకు పటిష్ట చర్యలు




**ప్రజాపక్షం/పెద్దపల్లిప్రతినిధి :** మాతృ మరణాల నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ సంబంధిత అధికారులను ఆదేశించారు.బుధ వారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో 2023 సంవత్సరంలో మరణించిన మాతృమూర్తుల పై వైద్యాధికారులతో సమీక్షిం చారు.2023 సంవత్సరంలో పెద్దపల్లి జిల్లాలో 6 మంది మాతృమూర్తులు మరణించడం జరిగిం దని, దీనికి గల కారణాలను అదనపు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పెద్దపల్లి జిల్లాలో మాతా, శిశు సంరక్షణ ఆసుపత్రి, రామగుండంలో వైద్య కళాశాల, వైద్య రంగంలో ప్రభుత్వ పరంగా నూతన వైద్యుల నియామకం, సౌకర్యాలు కల్పన చేసినప్పటికీ 6 గురు మహిళలు చని పోవడానికి గల కార ణాలు, ప్రభుత్వ ఆసుపత్రులలో జరిగిన పొరపాట్లు, భవిష్యత్తులో ఇలాంటి తప్పిదాలు జరగకుండా తీసు కోవలసిన జాగ్రత్తలపై అదనపు కలెక్టర్ తగు ఆదేశాలు జారీ చేశారు. జిల్లా వ్యాప్తంగా గర్భిణీ స్త్రీల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని, సెన్సిటివ్ కేసులను గుర్తించి అవసరమైన వైద్యచికిత్స అందించాలని అదనపు కలె క్టర్ తెలిపారు. గర్భిణీ మహిళల సంక్షేమంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని తెలిపారు.గర్భిణీలకు ఎర్లీ రిజిస్ట్రేషన్ చేయాలని, మొదటి, రెండవ త్రై మాసంలో వైద్య అధికారితో, మూడు, నాల్గవ త్రైమాసంలో పరీక్ష చెయ్యాలని అన్నారు. గుండె జబ్బు లాంటి వ్యాధులు ఉన్నట్టు అనుమానం వున్నచో సంబంధితనిపుణలచే పరీక్ష చెయ్యాలని అన్నారు. ఆశ లు, ఎ.ఎన్.ఎం. లు అన్ని గర్భిణీ స్త్రీలచే సమన్వయం చేసుకొని వారికి తోడుగా ప్రసూతి కేంద్రంకు వెళ్ళాలని, మాతృ మర ణాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలనీ అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్, జెడ్. పి. సీ. ఇ. ఓ. కే.నరేందర్, డి.సి.హెచ్.ఎఎస్ డా. శ్రీధర్, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ కృపా బాయి, డాక్టర్ వాణిశ్రీ, గైనకాలాజిస్ట్ లు డాక్టర్ అరుణ, డాక్టర్ రమాదేవి, డాక్టర్ స్రవంతి, ప్రైవేటు గైనిక్ వైద్యులు డాక్టర్ విజయ,వివిధ వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

**ప్రజాపక్షం/కాసిపేట :** కాసిపేట మండలం దేవాపూర్ గ్రామ పంచా యతీలోని అంగన్ వాడి కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ బి. రాహుల్ బుధవారం తనిఖీ చేశారు. ఈ సంద ర్భంగా రిజిస్టర్లు, రికార్డులు, పిల్లల ఆరోగ్య స్థితిగతులను పరిశీలిం చారు. అనంతరం ఆయన మాట్లా డుతూ పిల్లలకు సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని, గర్భిణులకు, బాలింతలకు, కిశోర బాలిక లకు సకాలంలో పోషకా హారం అందించాలని సూచించారు. ఎదుగు దల తక్కువ గల పిల్ల లపై ప్రత్యేక దృష్టి సారించాల న్నారు.



# సోషల్ మీడియాలో మహిళలు, విద్యార్థినుల పట్ల వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

**ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ లలో అపరిచిత వ్యక్తులు పంపే మేసేజ్‌లకు స్పందించవద్దు**

**వేధింపులపై మహిళలు, విద్యార్థినులు నిర్భయంగా జిల్లా షీ టీమ్ నెంబర్ 8712656425 లేదా డయల్ 100 కు పిర్యాదు చేస్తే వారిపైన చట్టపరమైన చర్యలు**

**జిల్లా ఎస్‌పి అఖిల్ మహాజన్**




**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** ఈ నేపథ్యంలో ఎస్ పి మాట్లాడారు.జిల్లా పరిదిలో మహిళల,విద్యార్థినిల భద్రత కోసం ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు, వారి ఫిర్యాదుల పట్ల సత్వరమే స్పందించి తగిన విధంగా న్యాయం చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా ఎస్ పి తెలిపారు. మహిళలకి ప్రయాణాల్లో, పని ప్రదేశాల్లో , ఇతర చోట్ల ఎదు రయ్యే వివిధ రకాల వేధింపుల నుండి రక్షణ కోసం జిల్లాలో షి టీమ్స్ బృందాలు అన్ని వేళలా అందుబాటులో వేధింపు లకు పాల్పడే వారి పట్ల కఠినంగా వ్యవహరించడం జరుగుతున్నరు.ఈ మధ్య కాలంలో సోషల్ మీడియాలో ఫక్ ఐడి లతో ఇంస్టాగ్రామ్, ఫేస్ బుక్ అకౌంట్ లు క్రియేట్ చేసి,లేదా మహిళల సోషల్ మీడియా అకౌంట్స్ ని హ్యాక్ చేసి అస భ్యకర వీడియోలు, ఫోటిస్ పంపుతూ మహిళలు,విద్యార్థినుల వేధింపులు గురి అవుతున్న పిర్యాదులు ఎక్కవ వస్తున్నా యని,అలాంటి వేధింపులకు పాల్పడే పోకిరిల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని, సోషల్ మీడియా వేదికగా ఆడపిల్ల లను,మహిళలను వేధించినా, అసభ్యంకర ఫొటోలు, వీడియోలు పంపిన, సోషల్ మీడియా అకౌంట్లలో పోస్టు చేసినా, మిత్రులకు షేర్ చేసినా తీవ్రమైన నేరంగా పరిగణించి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఇలాంటి స్సమస్య లపై జిల్లా పోలీస్ నిఘా ఉంటుందని ఇలాంటి సమస్యలపై మహిళలు, విద్యార్థినులు నిర్భయంగా జిల్లా షీ టీమ్ కి ఫిర్యాదు చేయాలని తెలిపారు. మహిళలు ,విద్యార్థినులు వేధింపులకు గురైనట్లయితే వెంటనే డయల్ వంద, లేదా షీ టీం నెంబర్ 87126 56425 కి పిర్యాదు చేసినచో వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఫిర్యా దుదారుల వివరాలు గోప్యంగా ఉంచబడతాయని అని తెలిపారు.

## ప్రతి ఉపాధి కూలీకి పని కల్పించాలి



**ప్రజా పక్షం/ ఇచ్చోడ :** జాబ్ కార్డు కల్గి ఉన్న ప్రతి ఉపాధి కూలీకి పని కల్పించే విధంగా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలనీ డీఆర్డీవో సాయన్న పేర్కొన్నారు. మండలంలోని బోరిగామ గ్రామం లో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనులను ఆయన బుదవారం అకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఉపాధి పనులు జరుగుతున్న చోట కూలీలకు తాగు నీరు అందుబాటు లో ఉంచాలన్నారు. అనంతరం కూలీలతో మాట్లాడి ఎంత కూలీ పడుతోందని తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీడీవో లక్ష్మ ణ్, సాంకేతిక సహాయకురాలు సునీత, క్షేత్రసాహాయకుడు నిమ్మల సుధాకర్ రెడ్డి, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన అధికారులు.



**ప్రజాపక్షం/సారంగాపూర్ :** జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం రంగపేట, నాగునూర్ గ్రామాల్లో ఉపాధి హామీ పనులలో భాగంగా కండిత కంధకాలు, నర్సరీలను బుధవరం డిఆర్ డిఎ అడిషనల్ పిడి మదన్ మోహన్, ఎంపిడివో వాసల వెంకటేషంతో కలిసి పరిశీలించారు. అనంతరం వారు ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతూ ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వం ఉద్దేశ్యం ఏప్రిల్ నుండి ప్రతి కూలీకి 250 రూ.లు చెల్లించుటకు నిర్ణయించారని, భార్యభర్తలు ఇద్దరు పని చేస్తే రోజుకు 500 కూలీ వస్తాయని జూన్ వరకు 20వేల రూ.లు పొందవచ్చని తెలిపారు. వారి వెంట ఎపివో శ్రీలత, టిఏ శివ, ఫీల్డ్ అసిస్టెంట్లు మల్లేశం, శంకర్ రెడ్డి, కూలీలు ఉన్నారు.

## వివాహ కార్యక్రమాలలో పాల్గొన్న పాడి కౌశిక్‌రెడ్డి



**ప్రజాపక్షం/హుజురాబాద్ :** హుజురాబాద్ నియోజకవర్గంలో బుధవారం జరిగిన పలు వివాహ కార్యక్రమాలకు హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హజరై వధూవరులను ఆశీర్వదించారు. కమలాపూర్ మండలానికి చెందిన వైనాల సాంబయ్య కూతురు వివాహానికి హజరై కొత్త జంటకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట దినేష్ సోదరి వివాహంతో పాటు నియోజకవర్గంలోని బిఆర్ఎస్ నాయకులైన ములుగు రవీందర్, ఇప్పల సమ్మయ పులి రమేష్, పరకాల సమ్మయ్య గౌడ్, తాటికొండ వైకుంత చారి, గాజుల పోచయ్య, భద్రయ్య కూతుళ్ల వివాహాలకు హజరై నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే వెంట ఎస్సీ కార్పోరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, హుజురాబాద్ ఎంపిపి రాణి సురేందర్ రెడ్డిలతో పాటు నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## ఘనంగా సినీ నటుడు రామ్ చరణ్ జన్మదిన వేడుకలు

### పెద్దపల్లి చిరంజీవి యువత రక్తదాన శిబిరం



**ప్రజాపక్షం/పెద్దపల్లి టౌన్ :** సినీ నటుడు కొనిదెల రామ్ చరణ్ జన్మదిన వేడుకలను చిరంజీవి యువత రాష్ట్ర అధ్యక్షులు వేల్పుల వెంకటేష్ ఆదేశాల మేరకు పెద్దపల్లి చిరంజీవి యువత ఆద్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ మేరకు జిల్లా కేంద్రంలోని సంగీత థియేటర్ ఆవరణలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకకు ముఖ్య అతిదులుగా చిరంజీవి యువత రాష్ట్ర కార్యదర్శి వీరమల్ల విద్యాసాగర్ రావు,జిల్లా రక్తనేత్ర దాన కన్వీనర్ సముద్రాల రాజ్ కుమార్ గౌడ్ లు హాజరై రామ్ చరణ్ జన్మదిన కేక్ ను కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.అనంతరం పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలోని బ్లడ్ బ్యాంక్ లో చిరంజీవి యువత ఏర్పాటు చేసిన రక్త దాన శిభిరాన్ని ప్రారంభించి అభిమానులతో కలిసి వారు రక్తదానం చేశారు.ఈ సందర్బంగా విద్యాసాగర్ రావు,రాజ్ కుమార్ గౌడ్ లు మాట్లాడుతూ తన నటనా విశ్వరూపంతో తెలుగు సినిమా సత్తాను ప్రపంచానికి చాటి చెప్పిన ఘనుడు రామ్ చరణ్ అని కొనియాడారు.దేశ చరిత్రలో ఏ అగ్రహీరోలకు దక్కని గౌరవాన్ని రామ్ చరణ్ పొందారని అందుకు నిదర్శనం గ్లోబల్ స్టార్ అవార్డు తోపాటు ఆస్కార్ వేధికపై తన ప్రతిభను చాటిన నటుడుగా రామ్ చరణ్ నిలిచారని అన్నారు.వీదేశి ప్రజల మన్నలు పోదిన ఏకైక నటుడు రామ్ చరణ్ అని పేర్కొన్నారు.రాబోయే వారి చిత్రాలు అఖండ విజయం పొందాలని ఆకాంక్షించారు.పెద్దపల్లి జిల్లా మేగా అభిమానుల పక్షాణ రామ్ చరణ్ కు జన్మ దిన శుభాకాంక్షలు తెలియజేశారు.కార్యక్రమానంతరం రక్తదాతలకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుడు కొండేటి రాజయ్య, కొడపత్రి శ్రావణ్, గంగుల రాజు,పెర్క నీరజ్, అర్కుటి సతీష్, పొలవేని శ్రీశైలం, పాంపాటి శ్రీకాంత్, మల్లోజుల సంతోష్‌తోపాటు యువత సభ్యులు పాల్గొన్నారు.

## మార్చి 30 నుండి జిపి కార్మికుల నిరసన



**ప్రజాపక్షం/పెద్దపల్లిప్రతినిధి :** బుధవారం రోజున తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా కమిటీ సమావేశం స్థానిక శాంతినగర్ లోని ఆఫీసులో జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎరవెల్లి ముత్యంరావు మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల బకాయి వేతనాలు చెల్లించాలని, కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల సందర్భంలో, ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా కనీస వేతనం అమలు చేయాలని, మల్టీ పర్పస్ విధానం రద్దు చేయాలని, కారోబార్, బిల్ కలెక్టర్లకు స్పెషల్ స్టేటస్ ఇవ్వాలని, పిఎఫ్,ఈఎస్ఐ, ఇన్సూరెన్స్ అమలు చేయాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ఎండ వేడిమి దృశ్య ఏప్రిల్ ఒకటి నుండి ఒక పూట పని చేయించాలని తదితర డిమాండ్లతో మార్చి 30 న మండల కేంద్రాల్లో ప్లే కార్డ్స్ తో ధర్నాలు, ఏప్రిల్ 1,2,3 తేదీల్లో డిమాండ్స్ బ్యాడ్జిస్ పెట్టుకుని విధులు నిర్వహిస్తూ నిరసన వ్యక్తం చేయాలని అన్నారు. ఏప్రిల్ 5 నుండి 14 వరకు సామాజిక ఉద్యమాలు కారుల జయంతి, వర్ధంతి ఇలా సందర్భంగా కేంద్ర ప్రభుత్వ విధానాలు సామాజిక సమస్యలు, పరిష్కార మార్గాలు అనే అంశంపై మండలాల్లో సదస్సులు, సెమినార్లు నిర్వహించాలని నిర్ణయించారు. గ్రామపంచాయతీ కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం జరిగే ఈ ఆందోళన,పోరాట కార్యక్రమాల్లో జిల్లాలోని గ్రామ పంచాయతీ కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి, కాజా, వివిధ మండలాల నాయకులు నాగయ్య, ఇరుగురాళ్ల లచ్చయ్య, శ్రీనివాస్, వెంకటేష్, పరశురాములు, ఆకుల రాజయ్య, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా గాయత్రి డిగ్రీ అండ్ పిజి కళాశాల వీడ్కోలు మహోత్సవం



**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** బుధవారం బందంపల్లి లోని స్వరూప గార్డెన్ లో పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి డిగ్రీ అండ్ పి జి కళాశాల వీడ్కోలు మహోత్సవం ఘనంగా నిర్వహించారు. గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మరియు కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్ లు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు కేవలం ప్రభుత్వ ఉద్యోగాల పైనే దృష్టి పెట్టకుండా, ప్రైవేట్ రంగంలో కూడా అపారమైన అవకాశాలు ఉన్నాయి అన్నారు. ఈ పోటీని తట్టుకోవాలంటే విద్యార్థులు నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాల్సిన అవశ్యకత ఉందన్నారు. అందరూ ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని, దాన్ని సాకారం చేసుకునే దిశగా అడుగులు వేస్తే విజయం తప్పక వరిస్తుంది అన్నారు. డిగ్రీ విద్య పూర్తి చేసుకోబోతున్న విద్యార్థులకు దిశా నిర్దేశం చేస్తూ వారు భవిష్యత్ లో ఉన్నత శిఖరాలు చేరుకొని, మన విద్యాసంస్థకు, తల్లిదండ్రులకు గొప్ప పేరు తేవాలని ఆకాంక్షించారు. అనంతరం ఇటీవల మరెడుగొండ గ్రామంలో నిర్వహించిన ఎన్ ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్ లో పాల్గొన్న 50 మంది వాలంటీర్లకు, శాతవాహన యూనివర్సిటీ నిర్వహించిన వికల్ప, ప్రేరణ మరియు ఆరోహణ 2024 కార్యక్రమాల్లో పాల్గొని ప్రతిభ కనబరిచిన 53 మంది విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక అందరినీ ఉత్తేజితులను చేశాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జె. రవీందర్, అధ్యాపకలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన మహాశివ కల్యాణ మహోత్సవం



**ప్రజాపక్షం/వేములవాడ :** తెలంగాణ ప్రసిద్ధ పుణ్య క్షేత్రం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో నేటి నుండి ఘనంగా మహాశివ కళ్యాణ మహోత్సవం ఆదివారం వరకు ఐదు రోజులపాటు నిర్వహించనున్న శివ కళ్యాణ మహోత్సవాలను నేడు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా శివ కళ్యాణ మహోత్సవంలో పాల్గొంటున్న బ్రాహ్మణోత్తములకు, వీరసేవ జంగమ అర్చకులకు, శైవ అర్చకులకు, మేళం వాయిద్య కారులకు స్వామివారి ప్రసాదంగా వర్ణిని ఆలయ ఈవో కృష్ణ ప్రసాద్ అందజేశారు. అనంతరం పుణ్యావచనము మధ్యాహ్నము 3 గంటలకు అంకురార్పణ, అగ్ని ప్రతిష్ట, వాస్తు హోమము, నాలుగు గంటల నుండి శివ మహాపురాణం ప్రవచన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆలయ స్థానాచార్యుడు అప్పాల భీమశంకర్ శర్మ తెలిపారు.

## నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు



**ప్రజాపక్షం /కాగజ్ నగర్ రూరల్ :** ఫర్టిలైజర్ దుకాణాలలో నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవని కాగజ్ నగర్ మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ హెచ్చరించారు. మంగళవారం మండలంలోని పలు ఎరువుల, విత్తన, పురుగు మందుల దుకాణాలని తనిఖీ చేశారు. తనిఖీల్లో భాగంగా డీలర్లకు పలు సూచనలు చేశారు. దుకాణాల్లో ఎరువులు, విత్తనాల విక్రయాలకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. విత్తనాలు, ఎరువులను విక్రయించిన సమయంలో రైతులకు తప్పనిసరిగా రశీదులను ఇవ్వాలని సూచించారు. డీలర్లు విధిగా లైసెన్స్ రెమ్యునల్ చేసుకోవాలని, డీలర్లు ఎప్పటికప్పుడు ఫర్టిలైజర్స్ స్టాక్స్ పిఒఎస్ మిషన్ గోడౌన్‌లో సమానంగా ఉండాలని సూచించారు. డీలర్లు బిల్ బుక్స్, స్టాక్ రిజిష్టర్స్ (అటాస్టెడ్) సంతకాలు చేయించుకోవాలని తెలిపారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు విక్రయించాలని, ఎవరైనా నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా లైసెన్స్ రద్దుచేసి పిడియాక్ట్ క్రింద శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డీలర్లు ఎప్పటికప్పుడు తమ వద్ద ఉన్న స్టాక్‌ని నోటీస్ బోర్డుపై ఉంచాలని అన్నారు. అనంతరం కాగజ్ నగర్ లోని పలు ట్రాన్స్ పోర్ట్ కార్యాలయాలను తనిఖీలు చేసి ట్రాన్స్ ఫోర్స్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎవరైనా నకీలీ నిత్తనాలు దిగుబడి చేసుకున్న ఏదైనా అనుమానం ఉన్న స్టాక్ ఉంటే వెంటనే వ్యవసాయ అధికారికి గానీ, పోలీసులకి గానీ తెలపాలని అన్నారు.

## ఆలయాల్లో ప్రముఖుల ప్రత్యేక పూజలు



**ప్రజాపక్షం/సారంగాపూర్ :** జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం పోతారం గ్రామంలోని శ్రీ మహాలక్ష్మి సమేత సారగమ్మ, బంగారు పోచమ్మ, ముత్యాల పోచమ్మ, ప్రాణ ప్రతిష్ట, పూర్ణాహుతి యాగం, కుంభాభిషేకం పూజ, శ్రీ అయిలవేని మల్లిఖార్జున స్వామివారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాల్లో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి తదితరులు బుధవారం అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీర్‌పూర్ ఎంపిపి మాసర్తి రమేష్, మండల కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొండ్రా రాంచందర్ రెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రాజేందర్ రెడ్డి, వైస్ ఎంపిపి సురేందర్, బిజెపి మండల ఉపాధ్యాక్షులు గుర్రం భీమయ్య, నాయకులు అంజిరెడ్డి, తోడేటి శేఖర్ గౌడ్, కొక్కు గంగారాం, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు పరిష్కరించేందుకే మార్నింగ్ వాక్



**ప్రజాపక్షం/మల్లాపూర్ :** గ్రామాల్లో ప్రజల దగ్గరికి నేరుగా వెళ్లి వారి సమస్యలు పరిష్కరించేందుకే మార్నింగ్ వాక్ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ అన్నారు. ఈ సందర్భంగా గుడ్ మార్నింగ్ కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని వెంకట్రావుపేట గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా పలు వార్డుల్లో సందర్శించి కాలనీ వాసులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకొని పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఆయన వెంట జెడ్పిటిసి శ్రీనివాస్, బిఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి ఆదిరెడ్డి, స్థానిక నాయకులు డీలర్ మల్లయ్య, జోగుల రాజేష్, తోట శ్రీనివాస్, నర్సింగరావు, చంద్రశేఖర్, కొడిమ్యాల రవి ఉన్నారు.

## పోలీసుల తనిఖీలలో నగదు పట్టివేత



**ప్రజాపక్షం /సిర్పూర్‌టి :** సిర్పూర్ టి మండలంలో లోక్ సభ ఎన్నికల కోడ్ అమలులో భాగంగా పోలీసులు చేపట్టిన తనిఖీల్లో రూ. 1 లక్ష నగదు పట్టుబడింది. ఈ సందర్భంగా ఎస్ఐ ఢీకొండ రమేష్ మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా బుధవారం రోజున వెంకట్రావుపేట్ మహాబూబబాద్ నుండి మహారాష్ట్రలోని మూల్ అనే గ్రామానికి వెళుతున్న గుగులోత్ రాందాస్, అనే వ్యక్తి వద్ద 1లక్ష రూపాయల నగదు పట్టుబడిందని, నగదుకు సంబంధించి అతని వద్ద ఎలాంటి పత్రాలు లేకపోవడంతో నగదును సీజ్ చేసి ఎఫ్ఎస్‌టి టీంకు అందించినట్లు ఆయన తెలిపారు.

# పోలింగ్ కేంద్రాల్లో పూర్తిస్థాయి ఏర్పాట్లు



**ప్రజాపక్షం/కాసిపేట :** లోక్ సభ ఎన్నికలలో భాగంగా ప్రజల సౌకర్యార్థం పోలింగ్ కేంద్రాలలో పూర్తిస్థాయి ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ అన్నారు. కాసిపేట మండలం దేవాపూర్ లోని పోలింగ్ కేంద్రాలను బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మే 13న జరగనున్న పోలింగ్ కొరకు ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలలో ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు.

# ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి




జిల్లా ఎస్పి డా.జి.జానకి షర్మిల

**ప్రజాపక్షం/నిర్మల్‌టౌన్ :** సాన్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసి, పలు రికార్డులు,పరిసరాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ బుధవారం రోజు సాన్ పోలీస్ స్టేషన్ ను నిర్మల్ జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఆకస్మికంగా తనిఖీ చేశారు.పోలీస్ స్టేషన్ రికార్డులను,స్టేషన్ పరిసరాలను పరిశీలించారు.పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితుల ఫిర్యాదులపై సత్వరమే స్పందించాలని అన్నారు.అనంతరం పోలీస్ అధికారులతో మాట్లాడుతూ మండలంలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.గ్రామాల్లో సిసి కెమెరాల ఏర్పాటుపై గ్రామస్తులకు విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు.ఆర్థిక,సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.అనంతరం రిసెప్షన్,టెక్నికల్ రూంలను పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. పోలీస్ సిబ్బంది యొక్క విధులు,వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సోన్ ఎస్సై సంతోషం పాల్గొన్నారు.

# రైతులకు మెరుగైన సేవలు అందిస్తాం

**ప్రజాపక్షం/కుంటాల :** సహకార సంఘం ఆధ్వర్యంలో రైతులకు మేరుగైన సేవలు అందిస్తామని సొసైటి చైర్మన్ సట్ల గజ్జారాం అన్నారు.బుధవారం నిర్వహించిన పాలకవర్గం సభ్యులతో సమావేశం లో మాట్లాడారు.బ్యాంకు లో రుణాలు తీసుకున్న రైతులకు 2 లక్షల వరకు రుణమాఫీ వస్తుందని తెలిపారు.ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి రైతుకు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. క్షేత్ర స్థాయిలో ఎల్లప్పుడూ రైతులకు అందుబాటులో ఉంటూ ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పిస్థామన్నారు.గతంలో బల నిరూపణ పరీక్ష జరగిన తర్వాత జరిగిన మొదటి సమావేశం ఇది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,అందరి సహకారంతో రైతులకు సేవలు అందిస్తామని తెలిపారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటి డైరెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# 'జనక్'కు సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సన్మానం



**ప్రజాపక్షం/యైటింక్లయిన్‌కాలనీ :** తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి కార్పొరేషన్ చైర్మన్ గా ఎన్నికైన ఐఎన్టియూసి సెక్రటరీ జనరల్, కోల్ వేజ్ బోర్డు సభ్యులు బి.జనక్ ప్రసాద్ ను సింగరేణి రిటైర్డ్ ఆఫీసర్స్ అసోసియేషన్, కోల్ పెన్షనర్స్ అసోసియేషన్, సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు సన్మానించారు. ఈ మేరకు బుధవారం హైదరాబాద్ లో జరిగిన కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు ఆయనకు పూలమాలలు శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా విశ్రాంత ఉద్యోగుల పలు సమస్యలపై వినతి పత్రం అందజేశారు. విశ్రాంత ఉద్యోగుల సమస్యలైన కోల్ మైన్స్ పెన్షన్ 1998 సవరించి, కనీస పెన్షన్ 15,000 రూపాయలను, పెన్షన్ పథకంలోని నిబంధన ప్రకారం ప్రతి మూడు సంవత్సరాలకు ఒక సారి సమీక్షించి, కరువు భత్యంతో కూడిన పెన్షన్ చెల్లించాలని కోరారు. అలాగే కాంట్రిబ్యూటరీ పోస్ట్ రిటైర్మెంట్ మెడికల్ (సిపిఆర్ ఎంఎస్) స్కీం కార్డ్ ద్వారా అపరిమిత వైద్య సౌకర్యాలు అందేలా చూడాలని అన్నారు. అదే క్రమంలో హైదరాబాద్, వరంగల్, కరీంనగర్, ఖమ్మం, లాంటి పరిసర ప్రాంతాల్లో నివసించే విశ్రాంత ఉద్యోగులకు ఉచితంగా ఔట్ పేషంట్ వైద్యం కొరకు ప్రత్యేక వైద్య విభాగం ఏర్పాటు చేయాలని కోరారు. వివిధ ఏరియాల్లో ఖాళీగా ఉన్న క్వాటర్స్ ను విశ్రాంత ఉద్యోగులకు కేటాయించాలని, విశ్రాంత ఉద్యోగుల మెడికల్ కార్డ్స్ దేశ వ్యాప్తంగా అపరిమిత వైద్యసేవలు అన్ని ఆసుపత్రుల్లో చెల్లుబాటు అయ్యేవిధంగా, ఉత్తర్వులు జారీ చేసేందుకు కృషి చేయాలని కోరారు. బీబీ నగర్ లోని ఎయిమ్స్ ఆసుపత్రిలో మెడికల్ కార్డ్ ద్వారా వైద్య సౌకర్యం కల్పించేందుకు, సింగరేణి ఆసుపత్రుల్లో వైద్యం స్వీకరించిన విశ్రాంత ఉద్యోగులకు సిపిఆర్ యంఎస్ కార్డుల నుంచి నిమ్స్ టారిఫ్ లో 40% రికవరీ నిలుపుదల చేసి ఉచితంగా వైద్యం అందించేందుకు కృషి చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం చెల్లించే వృధ్యాప్య పెన్షన్ సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు వర్తింప జేయాలని, తెల్ల రేషన్ కార్డులు మంజూరు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో, సింగరేణి యాజమాన్యంతో సంప్రదింపులు జరిపి సమస్యలు పరిష్కారం కొరకు కృషి చేయాలని కోరుతూ విశ్రాంత ఉద్యోగులు అందించిన వినతి పత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో సింగరేణి రిటైర్డ్ ఆఫీసర్స్ అసోసియేషన్ నాయకులు కె.వాసుదేవరావు, ఎ. బుచ్చిప్రసాద్, కోల్ పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు కె.ఆర్.సి.రెడ్డి, ఎం.బాబురావు ఏనుగు రవీందర్ రెడ్డి, సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు ఆళ వందార్ వేణుమాధవ్, కె.బీరయ్య, వెంకటరమణ, ప్రభాకర్ రావు, సత్యనారాయణ రెడ్డి, లక్ష్మి రెడ్డి, ఐ.ఆర్.కె.రావు, మాధవ రెడ్డి, సత్యలింగం ఏ.చంద్ర మౌళి తదితరులు పాల్గొన్నారు. తదితర విశ్రాంత ఉద్యోగులు, అధికారులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సులో ప్రయాణించండి...డిఎం ప్రతిమరెడ్డి



**ప్రజాపక్షం/నిర్మల్‌టౌన్ :** గత కొన్ని రోజుల క్రితం సారంగాపూర్ మండలం మలక్ చించోలి గ్రామములో మా ఊరికి బస్సు రావడం లేదని,ఊరికి రెగ్యులర్ గా బస్సు నడుపుతాం అంటేనే ఈ బస్సును వదులుతాము అని మలక్ చించోలి బస్సును ఆ గ్రామస్తులు 2గం॥ల సేపు బస్సును ఆపారు.ఆర్టీసీ సమయాన్ని వృధా చేశారు. డిపోమేనేజర్ చొరవ తీసుకుని మీకు ఇప్పుడు 2 ట్రిప్పులు నడుస్తున్నాయి.4ట్రిప్ లు వేస్తున్నాను, గ్రామస్తులు అందరు బస్సులోనే ఎక్కాలని రోజు 4 ట్రిప్పులు బస్సులు నడపడం జరుగుతుంది. కానీ మలక్ చించోలి గ్రామస్తులు బస్సులో రావడం లేదు. ఒక్కొక సారి బస్సు ఖలీగా వస్తుంది.డిపోమేనేజర్ కార్యలయము నుండి ఒక సూపర్ వైజర్ ను మలక్ చించోలి గ్రామానికి పంపడం జరిగింది.మలక్ చించోలి వెళ్లిన ఆర్టీసీ సూపర్ వైజర్ ఎల్.నర్సయ్య గ్రామ సభను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ గ్రామనికి 4 ట్రిప్పులు బస్సులు నడిపిన ఆదరించడం లేదని ట్రిప్పులు తగ్గిస్తామని చెప్పడం జరిగింది.ఇక నుండి మేము ప్రయివేటు వాహనాల్లో ప్రయాణించం, ఆర్టీసీ బస్సులోనే ప్రయాణిస్తాము,ప్రయివేట్ వాహనాలను అడ్డుకోనైనా చేస్తాము కాని ఆర్టీసీ బస్సె కావాలని వాగ్ధానం చేశారు. ప్రయివేట్ వాహనాలను ఆశ్రయించకుండా గ్రామము నుండి ఒక మనిషిని ఏర్పాటు చేసి జరిమానా వేస్తామని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సూపర్ వైజర్, మాజీ సర్పంచ్, పోసక్క వి.డి.సి సభ్యులు పాల్గొన్నారు.

# దుర్భాషలాడిన వ్యక్తి పై కేసు నమోదు

**ప్రజాపక్షం/జైనూర్ :** దుర్భాషలాడిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు లింగాపూర్ ఎస్ఐ ప్రవీణ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లింగాపూర్ మండలంలోని నడ్డముగూడ గ్రామానికి చెందిన జాదవ్ విలాస్ అనే వ్యక్తి ఎలాంటి అనుమతులు లేకుండా అధిక ధరలకు మద్యం అమ్ముతున్నాడని విశ్వసనీయ సమాచారం మేరకు అతని షాపు వద్ద ఈ నెల 24వ తేదీన తనిఖీలు చేయగా అక్రమంగా నిల్వ ఉంచిన మద్యం లభించిందని, లభించిన మద్యంను సీజ్ చేసి కేసు నమోదు చేసి దర్యాప్తులో భాగంగా సిబ్బంది అశ్విన్ , సుధాకర్ లతో కలిసి నడ్డముగూడ గ్రామంలోని జాదవ్ విలాస్ కిరాణ షాప్ ముందుకు వెళ్లగా అతను పోలీస్, ఎక్సైజ్ సిబ్బందిని చూసి ఇష్టం వచ్చినట్టు దుర్భాషలాడి, బూతులు తిడుతూ దౌర్జన్యానికి దిగడంతో సంఘటనపై కేసు నమోదు చేసి అతనిని రిమాండ్‌కు తరలించడం జరిగిందని తెలిపారు.

## సోన్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్‌పి




**ప్రజాపక్షం/సోన్ :** మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ను బుధవారం జానకి షర్మిల సందర్శించారు.వీరికి పోలీసులు గౌరవ వందనంతో స్వాగతం పలికారు.సిబ్బందిని పలకరిస్తూ వారు నిర్వహిస్తున్న బాధ్యతల వివరాలను,రికార్డులను పరిశీలించి సంతృప్తిని వ్యక్తపరిచారు.జగరబోయే పార్లమెంట్ ఎన్నికల గురించి వారు నిర్వహించాల్సిన బాధ్యతలను గుర్తు చేస్తూ తగిన సలహాలు అందించారు.ఈ కార్యక్రమంలో ఎస్సై సంతోషం రవీందర్ సిబ్బంది పాల్గొన్నారు.

# చెక్ పోస్ట్ వద్ద నగదు సీజ్ చేసిన పోలీసులు



**ప్రజాపక్షం/కాసిపేట :** కాసిపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని సోమగూడెం చెక్ పోస్ట్ వద్ద ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా ఎక్కువ మొత్తం తీసుకెళుతున్న నగదును సీజ్ చేసినట్లు ఎస్ఐ ప్రవీణ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా రెబ్బన మండలం గోలేటికి చెందిన మల్లేష్ రూ.54,700లు, బెల్లంపల్లి మండలం రవీంద్ర నగర్ కు చెందిన రాకేష్ రూ.51 వేల నగదును స్వాధీనం చేసుకుని సంబంధిత అధికారులకు అప్పగించినట్లు తెలిపారు.

# మద్యం మత్తులో గొడవలకు పాల్పడుతున్న యువకులు

**ప్రజాపక్షం/శ్రీరాంపూర్ :** సింగరేణి ఆధారిత ప్రాంతమైన శ్రీరాంపూర్ ప్రాంతంలోని కొంతమంది యువకులు మద్యానికి బానిసలై మత్తులో గొడవలకు పాల్పడుతున్న సంఘటనలతో స్థానిక ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. సింగరేణి ప్రాంతం కావడం, కుటుంబాలు ఆర్థికంగా స్థిరపడడం, తల్లిదండ్రులు వారి పిల్లల మీద చూపించే అధిక ప్రేమానురాగాలు, క్రమశిక్షణ లేని జీవన విధానాలతో యువకులు చెడు స్నేహాలు, వ్యసనాల బారిన పడుతూ సంబంధంలేని తగాదాలు, కొట్లాటలకు పాల్పడుతూ అమూల్యమైన భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. పూర్తిగా మందుకు వ్యసనపరులైన కొంతమంది యువకులు డబ్బు కొరకు వారి తల్లిదండ్రుల పైన దాడికి దిగిన సంఘటనలు లేకపోలేదు. యువకులు గ్రూపులు గ్రూపులుగా ఏర్పడడం విచ్చలవిడిగా మద్యం సేవించడం ఆ మత్తులో ఏదో ఒక విషయం అడ్డుపెట్టుకొని తగాదాలు పెట్టుకుంటూ, భౌతిక దాడులకు దిగుతూ భయానక వాతావరణాన్ని సృష్టిస్తున్నారు. పరిస్థితులను చక్కదిద్దేందుకు సంబంధిత అధికారులు శాంతి భద్రతలకు భంగం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పలువురు స్థానికులు కోరుతున్నారు.

# తలుపులు తెరుచుకోని గ్రంథాలయం

**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని ఓడేడు గ్రామపంచాయతీ కార్యాలయం లో ఏర్పాటుచేసిన గ్రంథాలయ తలుపులు తెరుచు కోకపోవడంతో పాఠకులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గత కొద్దిరోజుల క్రితమే ఓడేడ్ గ్రామంలో నూతనంగా గ్రంథాలయం ఏర్పాటు చేయగా గత కొద్ది రోజుల క్రితం పెద్దపల్లి జిల్లా అడిషనల్ కలెక్టర్ ముఖ్య అతిథులుగా హాజరై గ్రంథాలయాన్ని ప్రారంభించారు. ప్రారంభించిన మరుసటి రోజు నుండే గ్రంథాలయం తలుపులు తెరుచుకోకపోవడంతో గ్రామంలోని విద్యావేత్తలు, విద్యార్థులు, ప్రముఖులు అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. గ్రంథాలయం కార్యాలయం తలుపులు తీయకుండా నిర్లక్ష్యంగా ఇలా జరుగుతున్నా కూడా ఎవరూ పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందని పలువురు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు సత్వరమే స్పందించి గ్రంథాలయ తలుపులు తెరుచుకునేలా చూడాలని పలువురు కోరుతున్నారు.

# ముధోల్లో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు



**ప్రజాపక్షం/ముధోల్ :** మండల కేంద్రమైన ముధోల్లోని వివిధ వార్డుల్లో పారిశుద్ధ్య పనులను ముమ్మరంగా చేపట్టారు.మురికి కాలువలను శుభ్రం చేసి ఎప్పటికప్పుడు తీసిన మట్టిని తొలగించే పనులు చేపడుతున్నారు.అదేవిధంగా చెత్తాచెదారాన్ని ఇంటింటా తిరుగుతూ సేకరించి వాహనంలో తరలిస్తున్నారు.ఈ సందర్భంగా ఇన్చార్జి ఈవో మాట్లాడుతూ ప్రజలు తమ వంతు బాధ్యతగా గ్రామపంచాయతీ సిబ్బందికి సహకరించాలని కోరారు. చెత్తను మురుగు కాలువల్లో వేయకుండా చెత్త బండిలోనే వేయాలన్నారు. ప్రజల సహకారంతో పారీశుధ్య పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయడానికి తమ వంతుగా కృషి చేస్తామన్నారు.ఇప్పటికే వార్డుల వారీగా మురుగు కాలువలను శుభ్రం చేసే పనులు చేపట్టడం జరిగిందని వెల్లడించారు.ప్రజలకు ఇబ్బందులు కలగకుండా గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో పారిశుధ్య పనులు చేపట్టడం జరుగుతుందన్నారు.

# ఎంఎల్ఏను కలిసిన మహారాష్ట్ర బిజెపి నాయకులు



**ప్రజాపక్షం/బైంసా :** పట్టణం లోని ఎస్ ఎస్ కాటన్ ఇండస్ట్రీలో ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ ను మహారాష్ట్ర బిజెపి నాయకులు కలిశారు.కిన్వాట్ అసెంబ్లీ ఇంచార్జ్ బిజెపి మహారాష్ట్ర నాయకులు డాక్టర్ అశోక్ సూర్యవంశీ కాసేపు భేటీ అయి పార్లమెంట్ ఎన్నికలపై చర్చించారు. అనంతరం ఎమ్మెల్యేను పుష్పగుచ్చం అందించి,పూలమాలతో సత్కరించారు. వీరి వెంట మాహరాష్ట్ర బిజెపి నాయకులు బాలకృష్ణ కదం, ఠాకూర్, పి.మోహన్ పండేవార్, హౌసజీ, మనోహర్, సుభాష్, సంతోష్ తదితరులున్నారు.

## మార్కెట్‌లో పార్కింగ్ స్థలాల గుర్తింపు

ప్రజాపక్షం/కరీంనగర్ : కరీంనగర్ మార్కెట్ ప్రాంతంలో ట్రాఫిక్ అంతరాయం కలగకుండా నియంత్రణ చర్యల్లో భాగంగా మున్సిపల్ శాఖ సమన్వయంతో ప్రస్తుతం ఇంటిగ్రేటెడ్ మార్కెట్ బిల్డింగ్, మరోకటి పాత మున్సిపల్ బిల్డింగ్ ప్రాంతాలను పార్కింగ్ స్థలాలుగా గుర్తించి వాహనాల పార్కింగ్ కొరకు కేటాయించడం జరిగిందని ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ ఖరీముల్లా ఖాన్ తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గ్రహించి వెంకటేశ్వర స్వామి దేవాలయం నుంచి పొట్టి శ్రీరాములు విగ్రహం మీదుగా మాంగళ్ల షాపింగ్ మాల్ వరకు ఉన్న రోడ్డుపై వాహనాలు పార్కింగ్ చేయరాదని, ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని కోరారు.

## తెగిపడ్డ విద్యుత్ వైర్లు.. తప్పిన ప్రమాదం

ప్రజాపక్షం/ముత్తారం : పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని కేషపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని తెలుగు తల్లి బస్టాండ్ సమీపంలో 11 కేవీ విద్యుత్ వైర్లు తెగి ప్రధాన రోడ్డుపై పడడంతో పెను ప్రమాదం తప్పింది. ఆ సమయంలో రోడ్డుపై ఎవరూ రాకపోవడంతో ప్రాణహాని తప్పిందని స్థానికులు తెలిపారు.

## పికప్‌వ్యాన్ పట్టివేత..



ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట : అక్రమంగా ఇసుకను తరలిస్తున్న పికప్‌వ్యాన్ పట్టుకున్నట్లుగా ఎల్లారెడ్డిపేట పోలీస్‌స్టేషన్ అధికారి శ్రీనివాస్‌రావ్ తెలిపారు.బుధవారం సాయంత్రం అక్కపల్లి గ్రామశివారులో పోలీసులు సతీష్, మహేందర్,శ్రీకాంత్‌లతో తనిఖీలు నిర్వస్తుండగా సమాచారం మేరకు టీఎస్ 23టీ పికప్ వ్యాన్ అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్నందున ఆలకుంట శేకర్. రాజు డ్రైవర్, యజమానిలపై కేసు నమోదు చేస్తున్నట్లు ఎల్లారెడ్డిపేట ఏఎస్ఐ కిషన్‌రావ్ తెలిపారు.

## మట్టి రోడ్డుపై పైసా పంచాయతీ రగడ.!

ప్రజాపక్షం/ముత్తారం : జయశంకర్ భూపాలపల్లి జిల్లా పెద్దపల్లి జిల్లాల సరిహద్దు గ్రామాలైన ఓడేడ్, గరిమిళ్ళపల్లి మానేరు వాగులో తాత్కాలికంగా మట్టి రోడ్డు నిర్మించి గ్రామాల అభివృద్ధి కోసం వాహనాలకు డబ్బులు వసూలు చేస్తున్న సంగతి తెలిసిందే.! అయితే జయశంకర్ భూపాలపల్లి జిల్లా మండలం గరిమిళ్ళపల్లి గ్రామస్తులు ఈ సంవత్సరం ఓడేడ్ మానేరు వాగులో సుమారు 13 లక్షల 50 వేల రూపాయలకు గ్రామస్తులు వేలం పాటలో టెండర్ దక్కించుకోగా పెద్దల సమక్షంలో ఒప్పంద ప్రకారం గర్మిమిల్లపల్లి గ్రామస్తులు ఒక సంవత్సరం పాటు మానేరులో తాత్కాలికంగా రోడ్డు వేసి గ్రామ అభివృద్ధి కోసం రోడ్డు పై నుండి వచ్చే వాహనాలకు డబ్బులు వాసులు చేసుకోవాలని పెద్దల సమక్షంలో తీర్మానించుకున్నారు. కానీ రోడ్డు వేసిన సుమారు రెండు నెలలు కావస్తున్న తరుణంలో పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం లోని ఓడేడు గ్రామస్తులు పాత పద్ధతిలోనే తమకు టెండర్ లోని సగం డబ్బులు తమ గ్రామ అభివృద్ధి కోసం చెల్లించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా మండలం గరిమిళ్ళపల్లి టెండర్ తగ్గించుకున్న గ్రామస్తులతో మానేరు వద్ద ఇరువర్గాల మధ్య డబ్బుల విషయమై చర్చలు జరిగాయి. ఓడేడు గ్రామ అభివృద్ధి కోసం టెండర్ లోని సగం డబ్బులు చెల్లించాకే వాహనాలకు డబ్బులు వసూలు చేయాలని లేని పక్షంలో రోడ్డుపై వసూలు చేయవద్దంటూ ఓడేడ్ నాయకులు తెల్చి చెప్పారు. చట్ట విరుద్ధంగా వేసిన రోడ్డుకు ఇంతలా డబ్బుల కోసం గొడవలు పడడం కోస మెరుపు.!

## నేతకాని సామాజిక వర్గానికి కాంగ్రెస్ నేత క్షమాపణలు చెప్పాలి

ప్రజాపక్షం/పెద్దపల్లిటౌన్ : నేతకాని సామాజిక వర్గంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ నాయకుడు గుమ్మడి కుమ్మరస్వామి వెంటనే బహిరంగ క్షమాపణలు చెప్పాలని పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గొల్లే రాజ్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం జరిగిన సమావేశంలో రాజ్ కుమార్ మాట్లాడుతూ నేతకాని జాతికి నీతి, జాతి లేదంటూ తమ ఆత్మ గౌరవాన్ని దెబ్బ తీసే విధంగా కాంగ్రెస్ నాయకుడు మాట్లాడటం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ జాతి సామాజిక ఉద్యమాలలో, పోరాటాలలో ఉందని, నేతకానికి స్వతహాగా సంస్కృతి, సంప్రదాయం ఉందని,అది తెలియని కుమారస్వామి పిచ్చిపిచ్చిగా మాట్లాడటం అతని అవివేకానికి నిదర్శనమని దుయ్యబట్టారు. రాబోయే ఎన్నికల్లో పెద్దపల్లి పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణకు ఒక్క ఓటు కూడా వేయవద్దని ప్రజలకు పిలుపునిచ్చారు. వంశీని ఘోరంగా ఓడిస్తామని స్పష్టం చేశారు. వివేక్ వెంకటస్వామి రాసిచ్చిన స్క్రిప్టునే కుమారస్వామి చదివి వినిపించాడని ఆరోపించారు. వివేక్ కుటుంబం ఎన్నో ఏళ్లుగా నేతకాని ఓట్లు దండుకొని, రాజకీయ దోపిడీ చేశారని అన్నారు. ఈ ప్రాంతంలో నేతకాని సామాజిక వర్గం అధికంగా ఉన్నారని వారికి సముచిత స్థానం ఇస్తామని చెప్పి కాంగ్రెస్ పార్టీకి ఎన్నో ఏళ్లుగా సేవలందించిన గోమాస శ్రీనివాస్ కి టికెట్ ఇవ్వకుండా పారాషూట్ గా వచ్చినటువంటి వివేక్ వెంకట్ స్వామి కి చెన్నూరు ఎమ్మెల్యేగా టికెట్ ఇచ్చి, ఇప్పుడు అతని కుమారుడు గడ్డం వంశీకృష్ణ కి ఎంపీగా టికెట్ ఇవ్వడం సిగ్గుచేటని రాజ్ కుమార్ విమర్శించారు. ఈ సమావేశంలో గ్రామ అధ్యక్షులు పైడి సత్యనారాయణ, రాష్ట్ర కార్యదర్శి మంచినీళ్ల లింగయ్య, ముడి మడుగుల రాజేశం, మంచినీళ్ల బాబునాథ్, మంచినీళ్ల తిరుపతి, జాడి పోచయ్య, తాటుకూరి మధుకర్, జాడి ప్రవళిక, మంచినీళ్ళ అనిల్, మంచినీళ్ల శివలింగయ్య, మంచినీళ్ల లక్ష్మయ్య, మంచినీళ్ల రాజయ్య, మంచినీళ్ల తిరుపతి. చంద్రశేఖర్, మద్రాస్ సుధాకర్ పాల్గొన్నారు.

## పోషకాహారం తీసుకుంటూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి



ప్రజాపక్షం/పెద్దపల్లిరూరల్ : పోషకాహారం తీసుకుంటూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలనీ, అలాగే మహిళా చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ స్వప్న,ఎమ్ ఎల్ హెచ్ పి డా.అభినయ్ లు అన్నారు.బుధవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఐటిఐ కళాశాల నందు బేటీ బచావో బేటీ పడవ కార్యక్రమంలో భాగంగా మహిళ సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ, బేటీ బచావో, బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా పిల్లల రక్షణ చట్టాలు, పోక్సో చట్టం, హెల్ప్ లైన్ నంబర్లు, సఖి కేంద్రం సేవలు,పోష్ చట్టం, పి.సి. పి.ఎన్.డి చట్టం, ఇతరులతో ఎలా వ్యవహరించలి, గుడ్, బ్యాడ్ టచ్ ల గురించి విద్యార్థులకు వివరించారు.అనంతరం వైద్య శాఖ అధికారుల అడపిల్లలకు ఆరోగ్యం, వ్యక్తిగత పరిశుభ్రత, ఋతు క్రమం, పోషక విలువలను వివరిస్తూ, పిల్లల ఎదుగుదలలో వచ్చే శారీరక మార్పులు గురించి అవగాహన పెంచుకొని ఆందోళనలను తగ్గించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమం లో ఐటిఐ. ప్రిన్సిపాల్ఎ.నరసింహా చారి,టి.ఒ.దత్తాద్రి, డిపిహెచ్ఎన్ఓ దోరుకమ్మ, హెచ్.ఈ మధు సూదన్, ఎస్ఓ సాలమ్మ,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆందోళన చెందవద్దు...బతుకమ్మ చీరల బకాయిలు చెల్లిస్తాం





ప్రజాపక్షం/సిరిసిల్ల : ఖజానా ఖాళీ చేసి 6 లక్షల కోట్లకు పైబలుకు అప్పుగా చూపించిన ప్రభుత్వం నేత కార్మికుల గురించి, బతుకమ్మ చీరల బకాయిల గురించి బిఆర్ఎస్ నాయకులు మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, నాయకులు మహేందర్ రెడ్డి లు పలుమార్లు చేనేత జోలి శాఖ మంత్రి తో చర్చలు జరిపారని, బతుకమ్మ చీరలకు రావలసిన బకాయిలను కూడా ఇప్పించే ప్రయత్నంలో ఉన్నారని అన్నారు. బిఆర్ఎస్ నాయకులు ఆసాములను, యజమానులను రెచ్చగొట్టి ఉద్దేశపూర్వకంగా కాంగ్రెస్ ప్రభుత్వం పై నెట్టే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 110 రోజులే అవుతుందని ఇప్పటికీ అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని అన్నారు. త్వరలోనే బతుకమ్మ చీరల బకాయిలు చెల్లిస్తామని దీనికి కార్మికులు ఆసాములు ఆందోళన చెందవద్దని అన్నారు, ఈ సమావేశంలో నాయకులు ఆకునూరి బాలరాజు, గడ్డం నర్సయ్య, కల్లూరి చందన,గోనె ఎల్లప్ప, కుడిక్యాల రవి, వేముల రవి , మ్యాన ప్రసాద్, గోలి వెంకటరమణ, లక్ష్మీ నరసయ్య పాల్గొన్నారు.

## పోచమ్మతల్లి బోనాలతో సుభిక్షంగా పాడిపంటలు



ప్రజాపక్షం/వీణవంక : వీణవంక మండలంలోని చల్లూరు, మామిడాలపల్లిలోని పలు దేవాలయాల ఉత్సవాల్లో హుజురాబాద్ కాంగ్రెస్ ఇంచార్జి వొడితెల ప్రణవ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. చల్లూరు గ్రామంలోని వేణుగోపాల స్వామి ఆలయంలో వార్షిక, బ్రహ్మోత్సవాలలో చివరి రోజు భాగంగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు వేదమంత్రాలతో హారతి సమర్పిస్తూ బ్రాహ్మణ ఆశీర్వచనాలు అందజేశారు. రథోత్సవం సందర్భంగా రథంపై టెంకాయ కొట్టి పూజలు జరిపారు. అనంతరం అదే గ్రామంలో రజక సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న పోచమ్మ తల్లి బోనాల ఉత్సవాలలో పాల్గొని మహిళలతో కాసేపు ముచ్చటించారు. మాదెలయ్య దేవాలయంలో టెంకాయ కొట్టి ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం మామిడాలపల్లి గ్రామంలో నూతనంగా ప్రతిష్టేపించనున్న శ్రీరాజ రాజేశ్వర దేవాలయంలో ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. వేద బ్రాహ్మణులు మత్రోత్సవ నడుమ, దేవత ఆశీర్వాదములు అందజేస్తూ అక్షింతలు వేస్తూ దేవతామూర్తులకు ప్రత్యేక పూజలు జరిపించారు. ప్రణవ్‌కు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. మామిడాలపల్లి గ్రామానికి చెందిన ఎర్ల లావణ్య రవీందర్‌రెడ్డిల ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు తిప్పారపు సంపత్, కిరణ్, శ్యాంసుందర్ రెడ్డి, సాహెబ్ హుస్సేన్, రెడ్డి సంఘం సీనియర్ నాయకులు నల్ల కొండల్ రెడ్డి, జైపాల్ రెడ్డి, మాజీ ఎంపిటిసి మూల రజిత పుల్లారెడ్డి, శ్రీరామోజు చంద్రమౌళి, మాజీ సర్పంచ్ బండ సుజాత కిషన్ రెడ్డి, జడ్పిటిసి మాదాడి శ్రీదేవి తాళ్లపెల్లి తిరుమలేష్, కనకం వెంకటస్వామి, నరసింహారెడ్డి, నల్ల కొండల్ రెడ్డి, సత్యనారాయణ, రాంగోపాల్ రెడ్డి, గురు, విశ్వకర్మ, స్టేట్ యూత్ ప్రెసిడెంట్ ఉదారపు నరసింహ చారి, యూత్ నాయకులు సజ్జాద్, ఆయా గ్రామాల కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## చినజీయర్ స్వామితో లెజియన్‌మెషీన్ ప్రారంభం

ప్రజాపక్షం/కరీంనగర్ టౌన్ : కరీంనగర్‌లోని రేకుర్తి కంటి ఆసుపత్రిలో బుధవారం చినజీయర్ స్వామిచే రూ.37 లక్షల ఖరీదు చేసే లెజియన్ ఫాకో యంత్రాన్ని ప్రారంభించారు. ఈ యంత్రం ద్వారా అతి చిన్న గాటుతో కేటరాక్ట్ ఆపరేషన్లు నిర్వహించవచ్చని పేర్కొన్నారు. పరికరం ప్రారంభించిన తర్వాత స్వామి ఆసుపత్రిలోని పలువిభాగాలను కలియ తిరిగి ఆసుపత్రి నిర్వహణను అభినందించారు. ఆసుపత్రిలోని శుభ్రతను అభినందించారు. ట్రస్టు బోర్డు సభ్యులను, డాక్టర్లను మంగళశాసనాలకు అందజేసారు. ఆసుపత్రి సిబ్బందిని అభినందించారు. కార్యక్రమంలో చైర్మన్ కొండ వేణుమూర్తి, వైస్ చైర్మన్ చిదుర సురేష్, కోశాధికారి బొమ్మ పవన్, ట్రస్టు సభ్యులు మురళీధర్‌రావు, కోల అన్నారెడ్డి, రాజిరెడ్డి, వెంకటేశ్వర్‌రావు, కోదండ రాములు, మోర బద్రేశం, సుధాకర్ రెడ్డి, ఆసుపత్రి డాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.


## బిఎస్‌పి జిల్లా అధ్యక్షుడిగా శ్రీనివాస్

ప్రజాపక్షం/జమ్మికుంట : బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సమావేశంలో జమ్మికుంట మండలం పెద్దంపల్లి మాజీ సర్పంచ్ దొడ్డె శ్రీనివాస్ బిఎస్‌పి కరీంనగర్ జిల్లా అధ్యక్షునిగా నియమితులయ్యారు. ఈ మేరకు బిఎస్‌పి రాష్ట్ర అధ్యక్షుడు మంద ప్రభాకర్ ఉత్తర్వులు జారీ చేశారు. 2007లో బిఎస్‌పిలో చేరిన శ్రీనివాస్ వివిధ హోదాల్లో పనిచేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు మంద ప్రభాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిషాని రామచంద్రం, కరీంనగర్ పార్లమెంటు ఇంచార్జి భానులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## నలుగురు బైక్ దొంగల అరెస్టు

ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి : జిల్లాలో పలుచోట్ల బైక్‌లు దొంగతనం చేస్తున్న నలుగురు దొంగలను పోలీసులు అరెస్టు చేసిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. విజయవాడ కృష్ణలంకకు చెందిన బొజ్జ మనోజ్ కుమార్ ప్రస్తుతం కరీంనగర్‌లోని నగునూర్‌లో నివాసముంటూ వెల్డింగ్ షాపులో పనిచేస్తున్నాడు. అతని స్నేహితులైన హైదరాబాద్ బోయినపల్లికి చెందిన బందెల సుమిత్, విజయవాడకు చెందిన యెల్ల సత్య అంజనేయులుతో పాటు ఒక మైనర్ బాలుడు జల్సాలకు అలవాటుపడి, చేసే పనిద్వారా పొందే డబ్బు సరిపోదని భావించి బృందంగా ఏర్పడి కరీంనగర్‌లోని పలు ప్రాంతాలో నాలుగు బైక్‌లను దొంగతనం చేశారు. వాటిలో ఒకటి హైదరాబాద్‌కు తరలించారు. మిగిలిన వాటిని అక్కడే విక్రయించి డబ్బును పొందాలని ప్రయత్నించిన నలుగురు దొంగలను కరీంనగర్ రూల్ పోలీసులు, టాస్క్‌ఫోర్స్ పోలీసులు సమన్వయంగా పట్టుకున్నారు. పట్టుబడ్డ నలుగురుపై కరీంనగర్‌లోని రూరల్, కొత్తపల్లి, ఎల్ఎండి పోలీస్ స్టేషన్‌లలో నలుగురిపై ఐపిసి 379 సెక్షన్ కింద పలు కేసులు నమోదు చేశారు. కరీంనగర్ రూరల్ ఇన్స్‌పెక్టర్ ప్రదీప్ కుమార్‌తో పాటు టాస్క్‌ఫోర్స్ ఇన్స్‌పెక్టర్ రవీందర్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రైవేట్ స్కూల్ యాజమాన్యంపై కేసు నమోదు..



ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట : ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని శ్రీచైతన్య స్కూల్ యాజమాన్యంపై ఎల్లారెడ్డిపేటకు చెందిన కోనేటి రమేష్ ఇచ్చిన పిర్యాదు మేరకు ఎస్సై రమాకాంత్ బుధవారం కేసును మోదు అయ్యింది. వివరాల్లోకి వెళితే కుటుంబసభ్యులు పోలీసులు తెలిపిన సమాచారం మేరకు జనవరి తొమ్మిదో తారీకున శ్రీచైతన్య ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో రమేష్ కుమారుడు అద్వైత్(8) ఒకటో తరగతి చదువుతున్నాడు. మధ్యాహ్నం లంచ్ సమయంలో బాలుడికి కంటికి తీవ్ర రక్తస్రావం అయ్యింది. పాఠశాల వదిలేంతవరకు బాలుడికి ప్రథమచికిత్స చేయకుండా సాయంత్రం నాలుగున్నరకు పీఈటీ చరవాణిలో తండ్రి రమేష్‌కు తెలిపాడని పిర్యాదు వెంటనే స్కూల్ నుండి ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లగా పరిస్థితి బాగలేదని నల్లగుడ్డ బలంగా గాయమైందని హైదరాబాద్ లోని ఎల్వి ప్రసాద్ ఆసుపత్రిలో ఆపరేషన్ చేయించగా లెంత్‌వేస్తేనే కంటిచూపు కనబడుతుందని తెలిపారు. పాఠశాల యాజమాన్యం నిర్లక్ష్యం వహించారని ఫిబ్రవరి తొమ్మిదోతారీఖున పోలీసులకు పిర్యాదు చేశానని తల్లితండ్రులు అన్నారు. లక్ష ఎనభైవేల వరకు ఖర్చు అయ్యిందని విద్యార్థి తండ్రి విలేకరులతో మాట్లాడారు. నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చిన పాఠశాల యజమనిపై కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని అన్నారు.